News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :158 | ఖమ్మం | గురువారం, జూలై 16, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# పాలమూరు రైతులకు త్వరలోనే శుభవార్త



## పాలమూరు ఎత్తిపోతలకు త్వరలోనే మోక్షం

- ఎత్తిపోతల ప్రాజెక్టు అనుమతులకు సీఎం హామీ
- ఏపీ, కేంద్రంతో ముమ్మరంగా సంప్రదింపులు
- డిండి ప్రాజెక్టు నీటి కేటాయింపులపై దృష్టి
- దివిటిపల్లిలో అమర రాజా బ్యాటరీ ప్లాంట్ షురూ
- స్థానిక యువతకే ఎక్కువ ఉద్యోగాలివ్వాలని పిలుపు

పాలమూరు జిల్లాలోని నిరుపేద రైతాంగానికి త్వరలోనే ఒక తీపి కబురు అందించబోతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. దశాబ్దాలుగా జిల్లా సాగునీటి అవసరాలను తీర్చేందుకు నిర్మిస్తున్న పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంపూర్ణ అనుమతులను సాధించే దిశగా కీలక అడుగులు పడుతున్నాయని వెల్లడించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో ఏర్పాటు చేసిన అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (జ్యూ) బ్యాటరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించిన సందర్భంగా సీఎం మాట్లాడారు. ఈ ప్రాజెక్టు కింద 90 టీఎంసీల నీటి వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలను ఒప్పించి పూర్తి స్థాయి అనుమతులు తీసుకురావడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలోనే దీనిపై జిల్లా రైతులకు ఒక శుభవార్త వినబడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

*మహబూబ్‌నగర్, జూలై 15 (ఉద్యమ కెరటం):*

2



## దేశానికి తెలంగాణ రోల్‌మోడల్

- ఫ్యూచర్ సిటీతో ప్రపంచ దృష్టి హైదరాబాద్ వైపు
- 2047 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర
- అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

2



## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

3

- మంత్రి తుమ్మల
- సీతారామ, సీతమ్మసాగర్ పెండింగ్ అంశాలపై ఉత్తమ్‌తో సమీక్ష



## బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ గృహనిర్బంధం

- భీంగల్ అభివృద్ధి పనుల కోసం దీక్ష
- వేల్పూర్‌లోని నివాసంలో నిర్బంధం
- నియోజకవర్గంలో అరెస్టుల పర్వం
- 100 పడకల ఆసుపత్రి, సీసీ రోడ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్
- శాంతియుత నిరసనను అడ్డుకోవడం ప్రభుత్వ రాక్షసత్వమేనని ఎమ్మెల్యే ఆగ్రహం
- పోలీసుల తీరుపై హరీశ్‌రావు ఫైర్


2

బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని భీంగల్ పట్టణ అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేపట్టిన ఒకరోజు కఠోర నిరాహార దీక్షను పోలీసులు అడ్డుకున్నారు. వేల్పూర్‌లోని ఆయన నివాసంలోనే ఎమ్మెల్యేను హౌస్ అరెస్ట్ చేశారు.

## సర్ నమోదు గడువు పెంపు

- ఆగస్టు 3 వరకు అవకాశం
- ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ విడుదల
- అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితా

2



## పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ
- షాబాద్ ఘటనలో నిందితుడికి బెయిల్ రావడంపై ఆందోళన
- పోక్సో కేసుల దర్యాప్తునకు ప్రత్యేక ఎస్‌ఓపీ, నిఘా విభాగాలు అవసరం
- 60 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచన
- నేర చరిత్ర గల నిందితులపై రౌడీషీట్లు తెరవాలని ప్రతిపాదన
- చర్యలపై 30 రోజుల్లో కార్యాచరణ నివేదిక ఇవ్వాలని కోరిన పవన్

2





## అయోధ్య విరాళాల వివాదం

- 'నేను పారిపోయే వాడిని కాదు'
- ట్రస్ట్ కోశాధికారి స్పష్టీకరణ
- రూ. మూడు కోట్ల నగదు గోల్‌మాల్‌పై ఎన్‌బీఐపైనే విమర్శలు
- బంగారం మాయమైందన్న ప్రచారాన్ని ఖండించిన ట్రస్ట్

4

## హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ ఇంట్లో ఏసీబీ దాడులు

- రూ.100 కోట్లకుపైగా అక్రమాస్తుల వెలికితీత
- 20 గంటల సోదాల అనంతరం రవీందర్ అరెస్ట్
- ప్లాట్లు, విల్లా, భవనం, భూములు.. భారీగా నగదు, బంగారం, వెండి స్వాధీనం
- ఆస్తుల మూలాలు, కీలక ప్రాజెక్టుల ఆర్థిక లావాదేవీలపై లోతైన దర్యాప్తు



**హైదరాబాద్, జూలై 15:** హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ రవీందర్ నివాసంలో ఏసీబీ నిర్వహించిన విస్తృత సోదాల్లో రూ.100 కోట్లకు పైగా విలువైన అక్రమాస్తులు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు 20 గంటల ..వివరాలు 2లో



## సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై పిల్

- కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు నోటీసులు!
- వేగంగా క్షీణిస్తున్న కార్యకర్త ఆరోగ్యం
- ఇప్పటికే 8.5 కిలోల బరువు తగ్గినట్లు కోర్టుకు తెలిపిన పిటిషనర్
- తక్షణ వైద్య సహాయంపై నివేదిక ఇవ్వాలని కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు ఆదేశం

4

## ఏడు కీలక ప్రాజెక్టులకు ఆమోదం

- రూ.2.19 లక్షల కోట్లకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్
- సెమీకండక్టర్లు, మొబైల్ తయారీ, వారణాసి అభివృద్ధికి భారీ ఊతం
- ఎరువుల స్వయం సమృద్ధి.. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు నిర్ణయాలు

4



## స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో గ్యాస్ సిలిండర్‌లు

- 10 నిమిషాల్లోనే ఇంటికి..
- హెచ్‌పీసీఎల్ వినూత్న సేవ
- దేశంలో తొలిసారిగా బెంగళూరులో ప్రారంభం

10 కేజీల నవ్య సిలిండర్లకు క్విక్ డెలివరీ

4





# బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ గృహనిర్బంధం

## భీంగల్ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే దీక్ష

## వేల్పూర్‌లోని నివాసంలో వేముల నిర్బంధం..

**నిజామాబాద్/హైదరాబాద్, జూలై 15:** బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని భీంగల్ పట్టణ అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేపట్టిన ఒకరోజు కఠోర నిరాహార దీక్షను పోలీసులు అడ్డుకున్నారు. వేల్పూర్‌లోని ఆయన నివాసంలోనే ఎమ్మెల్యేను గృహనిర్బంధం చేశారు. ప్రజా సమస్యలపై తాను అహింసా మార్గంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే, వందలాది మంది పోలీసులతో ఇళ్లను ముట్టడించి నిర్బంధించడం రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, రాక్షస చర్య అని ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో 75 శాతం పనులు పూర్తి చేసుకున్న భీంగల్ 100 పడకల ఆసుపత్రి భవనాన్ని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వేముల డిమాండ్ చేశారు. వీటితో పాటు భీంగల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నిలిచిపోయిన రూ. 12 కోట్ల సీసీ రోడ్ల పనులను పూర్తి చేయాలని, మూతపడిన భీంగల్ బస్ డిపోను పునఃప్రారంభించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసమే తాను చుక్క నీరు కూడా ముట్టకుండా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం ఉలిక్కిపడుతోందన్నారు. భీంగల్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని తొలగించి, ఫ్లెక్సీలను చించేయడం ఘోరమన్నారు. తనను ఇంట్లో నిర్బంధించినా, జైల్లో పెట్టినా తన సత్యాగ్రహ దీక్ష ఎక్కడున్నా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ పనులపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తే తక్షణమే దీక్ష విరమిస్తానని వేముల పేర్కొన్నారు. మరోవైపు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నిర్బంధాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. దీనిపై బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు హైదరాబాద్‌లో స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భీంగల్ ప్రజల దశాబ్దాల కలల ప్రాజెక్టుల కోసం శాంతియుతంగా దీక్ష చేయాలనుకున్న ప్రజాప్రతినిధిని హౌస్ అరెస్ట్ చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. తమది 'ప్రజా ప్రభుత్వం' అని చెప్పుకుంటూ విపక్షాలపై ఉక్కుపాదం మోపడం, పోలీసు రాజ్యాన్ని నడపడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. హిట్లర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించిన హరీశ్‌రావు.. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయండి

## సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ

## షాబాద్ ఘటనలో నిందితుడికి బెయిల్ రావడంపై ఆందోళన

## పోక్సో కేసుల దర్యాప్తునకు ప్రత్యేక ఎస్ఓపీ, నిఘా విభాగాలు అవసరం

## 60 రోజుల్లోనే దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచన

## నేర చరిత్ర గల నిందితులపై రౌడీషీట్లు తెరవాలని ప్రతిపాదన

## చర్యలపై 30 రోజుల్లో కార్యాచరణ నివేదిక ఇవ్వాలని కోరిన పవన్

**హైదరాబాద్, జూలై 15 :** చిన్నారులపై జరుగుతున్న లైంగిక నేరాల నివారణకు, పోక్సో చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కీలక లేఖ రాశారు. బాధితులకు వేగంగా న్యాయం అందించడంతో పాటు నిందితులకు కఠిన శిక్షలు పడేలా పలు ప్రతిపాదనలను అందులో పొందుపరిచారు. తెలంగాణలో ఇటీవల జరిగిన షాబాద్ ఘటనను లేఖలో ప్రస్తావించిన పవన్.. పోక్సో కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితుడు ఏకంగా ఆరుగురిని దారుణంగా హత్య చేయడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఇలాంటి కేసులలో నిందితుల బెయిల్ పిటిషన్లను కోర్టులలో పోలీసులు మరింత కఠినంగా ప్రతిఘటించాలని, బాధితుల కుటుంబాలకు పటిష్ఠ భద్రత కల్పించాలని కోరారు. పోక్సో కేసులను విచారించే పోలీసు అధికారులకు బాలలతో సున్నితంగా వ్యవహరించడం, ఫోరెన్సిక్ ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాల సేకరణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పవన్ ప్రతిపాదించారు. ఘటన జరిగిన 24 గంటల్లోనే బాధితులకు వైద్య పరీక్షలు పూర్తి చేసి నివేదికలను వేగంగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కేసుల్లో ప్రాథమిక విచారణ పేరిట ఆలస్యం చేయకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాధారణ కేసులను 60 రోజుల్లో, సంక్లిష్టమైన కేసులను 90 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలని, ఈ పెండింగ్ కేసులను జిల్లా ఎస్పీలు, రేంజ్ ఐజీలు ప్రతి నెల సమీక్షించాలని సూచించారు. బాధితుల రక్షణ కోసం ప్రతి కేసులోనూ ప్రత్యేక ప్రణాళిక ఉండాలని, అవసరమైతే పోలీసు పహారా కల్పించి వన్‌స్టాప్ సెంటర్లతో అనుసంధానం చేయాలని కోరారు. బెదిరింపులకు పాల్పడే నేర చరిత్ర గల నిందితులపై రౌడీషీట్లు తెరవాలని, పాఠశాలలు, హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లలో తప్పనిసరి రిపోర్టింగ్ వ్యవస్థను తీసుకురావాలని స్పష్టం చేశారు. పోక్సో కేసుల పర్యవేక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) విడుదల చేయడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. చిన్నారులపై జరిగే నేరాలను సాధారణ అంశంగా కాకుండా అత్యంత ప్రాధాన్యతతో చూడాలని స్పష్టం చేసిన పవన్.. ఈ చర్యల అమలుపై 30 రోజుల్లో కార్యాచరణ నివేదిక అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పోక్సో అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందనే ఆశాభావాన్ని పవన్ కళ్యాణ్ వ్యక్తపరిచారు.

# పాలమూరు రైతులకు త్వరలోనే శుభవార్త

- ఎత్తిపోతల ప్రాజెక్టు అనుమతులకు సీఎం హామీ
- పాలమూరు ఎత్తిపోతలకు త్వరలోనే మోక్షం
- ఏపీ, కేంద్రంతో ముమ్మరంగా సంప్రదింపులు
- డిండి ప్రాజెక్టు నీటి కేటాయింపులపై దృష్టి
- దివిటిపల్లిలో అమర రాజా బ్యాటరీ ప్లాంట్ షురూ
- స్థానిక యువతకే ఎక్కువ ఉద్యోగాలివ్వాలని పిలుపు




**మహబూబ్‌నగర్, జూలై 15 :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోసం ఎదురుచూస్తున్న రైతు లకు త్వరలోనే శుభవార్త అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టు కింద 90 టీఎంసీల నీటి వినియోగానికి అవసరమైన అనుమతులను కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. అలాగే డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీల నీటి కేటాయింపుపై కూడా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజా గిగా కారిడార్‌లో ఏర్పాటు చేసిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్‌ను ముఖ్యమంత్రి బుధవారం ప్రారంభించి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ, కృష్ణా పరివాహక ప్రాంతంలో నిర్మాణ దశలో ఉన్న డిండి, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా-నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు పొరుగు రాష్ట్రంతో చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అన్ని సాగునీటి పథకాలకు పూర్తి స్థాయి అనుమతులు సాధించి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేయడం తన బాధ్యత అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తాను పాలమూరు బిడ్డనని, వెనుకబడిన జిల్లాను రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్య, నీటిపారుదల, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న ముఖ్యమంత్రి, పాలమూరులో ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్ కళాశాలలు, యంగ్ ఇండియా సమీకృత నివాస పాఠశాలలు, ప్రతి నియోజకవర్గానికి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలతో ప్రత్యేక విధానాలు రూపొందించామని, పర్యాటకం, ఇంధనం, వైద్యం, క్రీడా రంగాలకు కొత్త విధానాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పారిశ్రామికాభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను పరిశ్రమలు గుర్తించాలని, స్థానిక యువతకే ఉద్యోగాల్లో తొలి ప్రాధాన్యం కల్పించాలని అమరరాజా సంస్థను కోరారు. పాలమూరులో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ వేలాది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీల తయారీకి అత్యంత ప్రాధాన్యం ఏర్పడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 32 గిగావాట్ గంటల సామర్థ్యంతో అమరరాజా ఏర్పాటు చేసిన యూనిట్ దేశ పారిశ్రామిక రంగానికి కొత్త దిశ చూపుతుందని అన్నారు. సంస్థలో పనిచేస్తున్న 700 మంది ఉద్యోగుల్లో 400 మంది మహిళలు ఉండటం అభినందనీయమని కొనియాడారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతున్న భారతీయ సంస్థగా అమరరాజా ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచ ఈవీ రంగంలో చైనా ఆధిపత్యానికి పోటీగా నిలిచే సామర్థ్యం అమరరాజాకు ఉందని, అలాంటి సంస్థలను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అమరరాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్, ఎంపీ డీకే అరుణ, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశానికి తెలంగాణ రోల్‌మోడల్

- ఫ్యూచర్ సిటీతో ప్రపంచ దృష్టి హైదరాబాద్ వైపు
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర
- అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన




**హైదరాబాద్, జూలై 15 :** రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ఓఆర్ఆర్, విమానాశ్రయం, ఫార్మా కంపెనీలు అనేక సేవలు అందిస్తున్నాయి. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారబోతున్నాం. పరిశ్రమలు, టూరిజం, క్రీడా నైపుణ్యం, వైద్య రంగాల్లో పాలసీలు తెచ్చాం. హైదరాబాద్‌లోని 3వేల ఆర్టీసీ బస్సులు, 2లక్షల ఆటోలను ఈవీలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నాం. గొప్ప నగరంగా మారాలనే మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం. ఫార్మా పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తీసుకెళ్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు. పన్నెండేళ్ల వ్యవధిలో అమెజాన్ విస్తరణకు రూ.60వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఆ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పరస్పర అంగీకారం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.125 కోట్ల విలువ చేసే ప్రోత్సాహకాలు, రాయితీలు అమెజాన్‌కు అందించింది. తొలి విడతలో భాగంగా.. 24 నెలల్లో నిర్మాణ సంబంధిత పనులు పూర్తవుతాయి. అనంతరం రాబోయే 10 ఏళ్లలో మిగతా పనులు పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు అవసరమైన డిజిటల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కావడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది.12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ ఇంట్లో ఏసీబీ దాడులు

మొదటి పేజీ తరువాయి

పాటు సాగిన తనిఖీల అనంతరం రవీందర్‌ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. నానక్‌రాంగూడలోని రవీందర్ నివాసంతో పాటు మరో పది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు భారీ మొత్తంలో స్థిర, చరాస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయనను వైద్య పరీక్షల కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి, తర్వాత నాంపల్లిలోని ఏసీబీ కార్యాలయంలో విచారించారు. ప్రాథమిక విచారణలో రవీందర్ పేరుపై నార్సింగి, నానక్‌రాంగూడలో నాలుగు నివాస ప్లాట్లు, శంషాబాద్--కొత్తూరు ప్రాంతంలో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి, శంకర్‌పల్లి మోకిలాలో 300 చదరపు గజాల విస్తీర్ణంలో విల్లా, కొడంగల్, కిష్టాపూర్, పసుమాముల ప్రాంతాల్లో ఐదు ప్లాట్లు, కొండాపూర్ మజీద్‌బండలో నాలుగు అంతస్తుల భవనం ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. అదనంగా నాలుగు కార్లు, రూ.4 లక్షల నగదు, రూ.45 లక్షల బ్యాంకు డిపాజిట్లు, 1,440 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 12.5 కిలోల వెండి, రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మూడు దశాబ్దాలుగా హెచ్‌ఎండీఏలో వివిధ హోదాల్లో పనిచేసిన రవీందర్, ఏడాది క్రితం చీఫ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీకాలంలో ఎలివేటెడ్ కారిడార్ల టెండర్లు, ఔటర్ రింగ్ రోడ్ లీజు వంటి కీలక ప్రాజెక్టులు నిర్వహించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల ద్వారా అక్రమంగా భారీ ఆస్తులు కూడబెట్టినట్లు అనుమానిస్తున్న ఏసీబీ అధికారులు, ఆస్తుల మూలాలు, బ్యాంకు లావాదేవీలు, బినామీ పెట్టుబడులు, ఇతర సంబంధిత అంశాలపై లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణలో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# సర్ నమోదు గడువు పెంపు

## ఆగస్టు 3 వరకు అవకాశం

## ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ విడుదల

## రాజకీయ పార్టీల విజ్ఞప్తితో పొడిగించిన గడువు

**హైదరాబాద్, జూలై 15 :** తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు పొడిగించింది. ఈ నెల 24తో ముగియాల్సిన ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను ఆగస్టు 3 వరకు కొనసాగించాలని నిర్ణయించింది. అలాగే సవరించిన ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తూ సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరించి, అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై అవగాహన కొరవడి ఉండడం, గడువు ముగియడానికి ముందే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు గడువు పెంచాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరాయి. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన అనంతరం ఎన్నికల సంఘం గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ విడుదల చేసిన కొత్త షెడ్యూల్ ప్రకారం, జూన్ 25 నుంచి కొనసాగుతున్న ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పనులు కూడా పూర్తవుతాయి. ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నారు. అనంతరం కొత్త ఓటర్ల నమోదు, పేర్ల చేర్చడం, తొలగించడం, చిరునామా మార్పులు, ఇతర సవరణలకు సంబంధించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు స్వీకరిస్తారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులు, అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి విచారణలు నిర్వహించి, అక్టోబర్ 8 నాటికి పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల సంఘం అధికారులకు ఆదేశించింది. అనంతరం అన్ని సవరణలతో కూడిన తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

## మీసేవ సెంటర్ ను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- కరంజి లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటన
- ప్రజల సౌకర్యం కొరకు కరంజి లోనే మీసేవ సెంటర్ ఏర్పాటు చేయించడం జరిగింది
- ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయిస్తా
- రైతు బాగుంటేనే ప్రాంతం బాగుంటుంది



**సి కే న్యూస్ ప్రతినిధి :**భీంపూర్ మండలంలోని కరంజి టి గ్రామంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన కరంజి టి లో సైతం విడతల వారిగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, మారుమూల ప్రాంతాలకే ఎమ్మెల్యేగా మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల కోరిక మేరకు ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. తప్పకుండా కరంజి టి రోడ్డు పూర్తి చేసే బాధ్యత తనదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం కలెక్టర్ గారికి వినతి పత్రం అందించిన సోనాల మండల వాసులు



**సి కే న్యూస్ ప్రతినిధి :**ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (ఫ్రూ) ఏర్పాటు చేయాలని కోరుతూ సోనాల వాసులు ఈరోజు గౌరవ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలోని పది మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేని ఏకైక మండలం సోనాల అని వివరించారు. దీంతో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.మా చుట్టూ ఉన్న మండలాలకు చాలా వరకు పాఠశాలలు,కళాశాలలు ఉన్నాయని ఇక్కడున్న ఆదివాసీ గిరిజన విద్యార్థులకు కళాశాల విద్య గగనమైందని తెలిపారు.

అందువల్ల ఎల్‌కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య అందించే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సోనాల మండలంలో ఏర్పాటు చేయడం అత్యవసరం అని కలెక్టర్ గారికి వివరించారు.కలెక్టర్ గారు

వినతిని సానుకూలంగా స్వీకరించి ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సోనాల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మరియు వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.?

## ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి నివాసం కలిసిన ఇచ్చోడ ఎమ్మార్పీఎస్ నాయకులు.




**సి కే న్యూస్ ప్రతినిధి :**పట్టణంలోని మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లపై పక్షపాత ధోరణి విషయంలో అన్నగారికి వివరించడం జరిగింది. అదేవిధంగా గతంలో దళితులకు ఇచ్చినటువంటి ఇంటి స్థలాల విషయంలో కూడా అన్న గారితో చర్చించడం జరిగింది. పట్టణంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయం అలాగే అంబేద్కర్ భవనం విషయంలో అన్నగారితో చర్చించి అలాగే ఎంపీ ఎమ్మెల్యేలతో అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారితో చర్చించి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ. సిరిసిల్ల భూమయ్య మాదిగ. కాశి పాక విష్ణు మాదిగ. మచ్చ గంగయ్య మాదిగ కల్లేపల్లి రాజు మాదిగ. మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ. కొ ల్లూరు గంగయ్య మాదిగ. జుట్టు మల్లేష్ మాదిగ ఆరెపల్లి రవి మాదిగ బేడ బుడగ జంగం సభ్యులు కడమంచి లక్ష్మణ్ ముదుగు శిను సాయి తదితరులు పాల్గొన్నారు

# ఎక్మో విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం!

- చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి
- యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ వెల్లడి



**సి కే న్యూస్ ప్రతినిధి :** తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' (కృత్రిమ గుండె-ఊపిరితిత్తుల పరికరం) విధానం ఒక సంజీవనిలా మారుతోందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు. ఈరోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేఖరుల సమావేశంలో ఆమె ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను మరియు మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ప్రాణం నిలిపే 'ఎక్మో' (కృత్రిమ శ్వాస వ్యవస్థ) విధానం: చివరి దశ 'ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్' లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో-వీనస్ ఎక్మో' లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని. ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది. ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి, దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది. ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు, దాత దొరికేవరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు.సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి: ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. రక్తం గడ్డకట్టడం, అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ.. గుండె-ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని. ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు.

విజయవంతమైన రికవరీ విధానం: శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం మరియు వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి, కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ (రిహాబిలిటేషన్) ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు.ఈ విలేఖరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం సీనియర్ మేనేజర్ పరమేష్, మేనేజర్ ఉమేష్ మరియు అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకోవాలి -- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**సి కే న్యూస్ ప్రతినిధి :**విద్యార్థులు సోషల్ మీడియా, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. బుధవారం సోనాల మండల కేంద్రంలోని పిఎంశ్రీ జడ్పీ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం పూట రాగి జావ వంటి పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినుల్లో రక్తహీనత నివారణకు రాగి జావ ఎంతో దోహదపడుతుందని, జంక్ ఫుడ్స్, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉండి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కమిటీ ఆధ్వర్యంలో ఒక ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. దీని ద్వారా వచ్చే ఫిర్యాదులను హెచ్‌ఎంతో కలిసి కమిటీ స్వయంగా పరిశీలించి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఏపీజే అబ్దుల్ కలాం, డా. బి.ఆర్. అంబేద్కర్, ఎస్.ఆర్. శంకరన్ వంటి మహనీయుల జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చినట్లు తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లను కేవలం చదువు కోసమే ఉపయోగించాలని, రీల్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ క్రీడల్లోనూ రాణించాలని హితవు పలికారు. పాఠశాల అభివృద్ధికి డీఆర్డీఓ సహకారంతో న్యూట్రీ గార్డెన్స్, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా మండలంలో కొత్త ఎంఆర్ఓ ఆఫీస్ భవన నిర్మాణాన్ని సైతం త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయం, న్యూట్రి గార్డెన్లను ప్రారంభించి మొక్కను నాటి నీరు పోశారు.

అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలకు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఈఓ మాధవి, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఏంఆర్ఓ మల్లేష్, ఎంపీడీవో రత్నాకర్ రావు, ఏంఈఓ ఉస్సేన్, సర్పంచ్ బిందుజ, ప్రధానోపాధ్యాయులు సచిన్, విద్యాశాఖ సిబ్బంది అజయ్, విడిసి సభ్యులు తుల శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తనికి చేసిన జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్

**జూలై 15 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం చందాయి పేట లో గ్రామం లోని రైతు వేదికలో నిర్వహిస్తున్నటువంటి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవి కుమార్, ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య ను క్లస్టర్ పరిధిలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తి అయింది అనే విషయన్ని అడిగి తెలుసుకున్నారు, అనంతరం క్లస్టర్ పరిదిలో ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు, ఎంతమంది ఉన్నారు, వారిని గుర్తించి వారి ఇంటికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని ఏఈవో దివ్య ను ఆదేశించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్



తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఏ ఈ ఓ దివ్య,యాదగిరి,రైతు కోఆర్డినేటర్ ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'పోలీసులు మీకోసం'లో భాగంగా మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

- పోటీల్లో పాల్గొననున్న బోథ్, సోనాల మండలాలకు చెందిన 24 జట్లు
- రెండు రోజుల పాటు కొనసాగనున్న క్రీడా పోటీలు
- పోటీలను ప్రారంభించిన బోథ్ సీఐ డి. గురుస్వామి



**సి కే న్యూస్ ప్రతినిధి :**జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి, పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం బోథ్ మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ మైదానంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను బోథ్ సీఐ డి గురుస్వామి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బోథ్ సీఐ డి. గురుస్వామి మాట్లాడుతూ, యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, ఉపాధి సాధనపై దృష్టి సారించాలని సూచించారు. బోథ్, సోనాల మండలాలకు చెందిన 24 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో విజేతలకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రథమ విజేతకు రూ. 5,000, ద్వితీయ విజేతకు రూ. 3,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 18న నిర్వహించనున్న గుట్ట పక్క తాండ గ్రామంలో జరగనున్న పోలీసు మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం, ఫ్రెండ్స్ క్లబ్ చైర్మన్ వైద్య సురేష్, వైస్ ప్రెసిడెంట్ ఎల్క రమేష్, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్లైన్ లోనే ఇసుక బుకింగ్ ప్రక్రియ జరగాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- ప్రభుత్వ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి
- ఇంజనీరింగ్ శాఖల వారీగా ఇసుక వినియోగంపై సమగ్ర నివేదిక సమర్పించాలి
- ఇసుక సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక సరఫరా ఆన్లైన్ లోనే బుకింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇసుక సరఫరాపై వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక సరఫరా ఆన్లైన్ లో పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఎంత పరిమాణం ఇసుక, ఎక్కడెక్కడి నుండి పొందింది నివేదిక స్నూర్పించాలన్నారు. ఇసుకను టీజీఎండీసీ, స్యాండ్ బజార్, స్థానికంగా సమకూర్చుకోవాలని, ఇదీ బుకింగ్ ఆన్లైన్ లోనే చేయాలని అన్నారు.జిల్లాలోని అన్ని స్యాండ్ బజార్ లలో 1000 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. ఇసుక రీచ్ ల వారీగా వచ్చిన ఆదాయం వివరాలు వెంటనే సమర్పించాలని, ఇట్టి ఆదాయాన్ని నిబంధనల మేరకు ఆయా గ్రామ పంచాయతీ తదితరాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖలు తమ తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సమస్యలు ఉంటే వెంటనే నివేదిక అందించాలని, అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖలచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అలసత్వం లేకుండా, నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనుల పూర్తికి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీవో టిజిఎండిసి జి. శంకర్, మైన్స్ ఏజి ఏ. రమేష్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, పీఆర్ ఇఇ లు మహేష్ బాబు, రామకోటి, డిఇ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ఎస్‌బీఐ ఎస్జిఎస్పి శాలరీ ప్యాకేజ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి...



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఎస్‌బీఐ ఎస్ జి ఎస్ పి శాలరీ ప్యాకేజ్‌తో ప్రభుత్వ ఉద్యోగులకు మరింత ఆర్థిక భద్రత
- ఎస్‌బీఐ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ప్రయోజనాల కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రత, మెరుగైన బ్యాంకింగ్ సేవలు, కుటుంబ సభ్యులకు అదనపు ప్రయోజనాలు కల్పించే లక్ష్యంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అందిస్తున్న స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌బీఐ రూపొందించిన ఎస్.జి.ఎస్.పి. శాలరీ ప్యాకేజ్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌బీఐ అధికారులు ప్యాకేజ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు అందుబాటులో ఉన్న ప్రత్యేక సౌకర్యాలు, భీమా రక్షణ, కుటుంబ సభ్యులకు లభించే ప్రయోజనాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా అనేక విలువైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సాధారణ శాలరీ ఖాతాలను నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఖాతాలను స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ఖాతాలుగా మార్చుకోవడం ద్వారా అదనపు ఆర్థిక భద్రతతో పాటు పలు ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఉద్యోగులు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ఎస్బిఐ రిష్తే ద్వారా ప్రత్యేక బ్యాంకింగ్ సేవలను పొందగలరని, అవసరమైన సమయంలో ఆకర్షణీయమైన రుణ సదుపాయాలు, ప్రాధాన్య సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్యాకేజ్ ద్వారా లభించే ప్రయోజనాలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పూర్తి అవగాహన పెంపొందించుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ శాలరీ ప్యాకేజ్ ద్వారా ఒక కోటి రూపాయల వరకు ఉచిత ప్రమాద భీమా రక్షణ ఉంటుందన్నారు.

ఎస్బిఐ రిష్తే ద్వారా కుటుంబ సభ్యులకు ప్రత్యేక బ్యాంకింగ్ సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్రయోజనాలు ఉంటాయన్నారు. తక్కువ వడ్డీ రేట్లతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణ సౌకర్యాలు పొందవచ్చని తెలిపారు. ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, యోనో వంటి సౌకర్యాల ద్వారా సులభమైన బ్యాంకింగ్ లావాదేవీలు పొందవచ్చని తెలిపారు.

ప్రాధాన్య కస్టమర్ సేవలు, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు, ఇతర ప్రత్యేక విలువ ఆధారిత ప్రయోజనాలు ఉంటాయన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమకు అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకుని సాధారణ శాలరీ ఖాతాలను ఎస్‌జీఎస్‌పీ ఖాతాలుగా మార్చుకోవాలని, ఇందుకు సంబంధించి సమీప ఎస్‌బీఐ శాఖను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వనపల్లి శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ రామ్ బరన్, ఎల్డీఎం ఎ. రవిప్రసాద్, కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్ మేనేజర్ డి. సునీత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, గడువు లోగా పూర్తి చేయాలి..

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే లక్ష్యం
- వంద శాతం డిజిటలైజేషన్ కోసం ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలి
- మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు నోటీసులు అందిన వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించాలి
- అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేస్తే వెంటనే జారీ చేస్తాం
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేసి, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 28 నాటికి వాటిని పరిష్కరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,460 పోలింగ్ స్టేషన్లు, 12,43,781 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 8,48,491 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని తెలిపారు. ఇది 68.22 శాతం పురోగతికి సమానమని, ఇంకా 3,95,290 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.

ఇప్పటికే డిజిటలైజ్ చేసిన వివరాల్లో సుమారు 72 వేల ఓట్లకు సంబంధించిన అనామలీలుగా గుర్తించామని, వాటిని రానున్న రెండు నెలల్లో విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. సుమారు 25 వేల మంది ఓటర్లు కేవలం ఎన్యూమరేషన్ ఫారాలను మాత్రమే సమర్పించి, అవసరమైన వివరాలు నమోదు చేయకపోవడంతో మ్యాపింగ్ జరగలేదని తెలిపారు. అటువంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నోటీసులు అందిన వెంటనే అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పిస్తే పరిశీలించి, అర్హులైన వారి పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుతామని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత మ్యాపింగ్ సక్రమంగా జరగని వారి వివరాలపై ఎన్నికల అధికారులు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీచేస్తారని తెలిపారు. నోటీసులకు నిర్దేశిత సమయంలో స్పందించి అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో చేర్చుతామని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో 12 రకాల ధ్రువీకరణ పత్రాలను ఆధారాలుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన పత్రాల కోసం ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే సంబంధిత శాఖల ద్వారా వెంటనే జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ తుది ఓటరు జాబితాలో స్థానం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికారులు 85 శాతం వరకు డిజిటలైజేషన్ పూర్తి చేయగలరని, అయితే 100 శాతం పూర్తి కావాలంటే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజల నుంచి తిరిగి సేకరించేందుకు సహకరించాలని, ఓటర్లు పూర్తి వివరాలతో ఫారాలను అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వీలైనంత ఎక్కువ మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా అందరూ కృషి చేయాలని, తక్కువ సంఖ్యలో మాత్రమే మ్యాపింగ్ కాని ఓటర్లు మిగిలితే వారికి అవసరమైన పత్రాలు సేకరించి తుది జాబితాలో చేర్చడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఎవరికైనా ఫారం అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి ఫారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, అధికారులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, మంకెన రమేష్, కె. వెంకట్ రావు, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ ప్రతినిధి సిహెచ్. వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జైభారత్ నాయకుడు రమణమూర్తిపై జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను-- డా. పీటర్ నాయక్ లకావత్

**సికే న్యూస్ ప్రతినిధి**

దాడికి పాల్పడిన వ్యక్తిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడులను ప్రజాస్వామ్యం ఎప్పటికీ సహించదు.

టెలివిజన్ ప్రత్యక్ష చర్చా కార్యక్రమంలో జైభారత్ నాయకుడు శ్రీ రమణమూర్తి గారిపై జరిగిన భౌతిక దాడిని నేను అత్యంత తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో భిన్నాభిప్రాయాలను హింసతో కాకుండా చర్చ, వాదన, రాజ్యాంగబద్ధమైన మార్గాల ద్వారా వ్యక్తపరచాలి. భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమైన చర్య.

డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రాథమిక హక్కుగా కల్పించింది. ఒకరి అభిప్రాయంతో విభేదించినంత మాత్రాన వారిపై దాడి చేసే హక్కు ఎవరికీ లేదు. ప్రజాస్వామ్యంలో వాదనకు ప్రత్యామ్నాయం హింస కాదు; చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఎన్నటికీ సమర్థనీయం కాదు" అని పేర్కొన్నారు.

ఇంకా డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, "దేశ ప్రజలందరూ చూస్తున్న ప్రత్యక్ష ప్రసారంలో ఒక వ్యక్తిపై చెప్పుతో దాడి చేయడం అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. ఇది కేవలం రమణమూర్తి గారిపై జరిగిన దాడి మాత్రమే కాదు, భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడిగా కూడా పరిగణించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులకు, బెదిరింపులకు, అసహన రాజకీయాలకు ఎలాంటి స్థానం ఉండకూడదు" అని అన్నారు.

ఈ ఘటనలో దాడికి పాల్పడిన వ్యక్తిపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డా. పీటర్ నాయక్ లకావత్ డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరూ చట్టానికి అతీతులు కారని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్య దేశంలో భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని డా. పీటర్ నాయక్ లకావత్ పేర్కొన్నారు. అభిప్రాయ భేదాలను హింసతో కాకుండా పరస్పర గౌరవం, సంభాషణ, రాజ్యాంగబద్ధమైన పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో చట్టంపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని డా. పీటర్ నాయక్ లకావత్ కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించడం, హింసను పూర్తిగా తిరస్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.



ప్రజాస్వామ్య విలువలను కాపాడదాం...
హింసను ఖండిద్దాం...
చట్టాన్ని గౌరవిద్దాం...

# పల్లెల అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- మధిర, ఎర్రుపాలెం మండలాల్లో రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు



**సి కే న్యూస్ ప్రతినిధి మధిర/ఎర్రుపాలెం:** గ్రామాల అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో, మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన మొత్తం 14 సీసీ రోడ్లను ప్రారంభించారు.

మధిర మండలం మాటూరు నుంచి ఆరంభమై ఎర్రుపాలెం రేమిడిచర్లలో ముగిసే..

మధిర మండలం మాటూరు గ్రామం నుండి ప్రారంభమైన ఈ పర్యటన, ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం మండల కేంద్రం మరియు రేమిడిచర్ల గ్రామాల్లో కొనసాగింది. వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. తక్కెళ్ళపాడు గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. నేడు ప్రారంభించిన ఈ రోడ్లు గ్రామాల్లోని ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తాయని చెప్పారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో..

: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, అంకిరెడ్డి, సర్పంచులు ముక్కరి రామకృష్ణారెడ్డి, కూరపాటి రమేష్, అప్పారావు, నంద్రు అశ్విని, బలుసుపాటి జయరావు, కొత్తపల్లి ప్రశాంత్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల నూజ అందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ గారు...!



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన కె. విజయులు తీవ్ర కాలేయ (లివర్) వైఫల్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన లిరూ.2,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (నూజ)లిను ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.బి

ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ..! ?? ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల నూజ మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐజ మాజీ సింగల్ విండో అధ్యక్షులు జానయ్య మరియు సంకపురం రాముడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన..

**మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వేంకటేశ్వర రెడ్డి..**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన టి.రంగస్వామి మంగళవారం నాడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ధరూర్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మ వేంకటేశ్వర రెడ్డి.. వారి స్వగ్రామం నందు ఏర్పాటు చేసిన పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు...వీరి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి భూమి కేటాయింపుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారికి డా,,నరేష్ జాదవ్ కృతజ్ఞతలు



సి కె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్‌లో ఈరోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష నెరవేరేలా చేసిన ఈ నిర్ణయం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

త్వరలోనే నూతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభం కానుండటంతో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని డాక్టర్ నరేష్ జాదవ్ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గారు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీహరి రావు గారు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో భాగంగా జిల్లా కలెక్టర్ గారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



సోనాల మండల కేంద్రాని కి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా గారిని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ మరియు మండల కన్వీనర్ గాజులపోతన్న గారు మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించి,వారి ముందు కొన్ని వినతులు ఉంచడం జరిగింది.ముఖ్యం గా మా మండలం లో ఆదివాసీ గిరిజన గ్రామాలు ఎక్కువగా ఉండడం మరియు వారికి వైద్య సదుపాయం అత్యవసర పరిస్థితుల్లో దొరకడం లేదని గర్భిణి మహిళలు మరియు వృద్ధులకు కూడా చాలా ఇబ్బంది ఉందని,మా మండల వైద్య అత్యవసర పరిస్థితి దృష్ట్యా 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది.అలాగేౌ౦ఆ లో పర్మనెంట్ అటెండర్ లేకపోవడం వలన కూడా ఆస్పత్రిలో చాలా ఇబ్బంది అవుతుందని దీనిపైన కూడా దృష్టి సారించాలని విన్నవించడం జరిగింది.మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో టాయిలెట్స్ నిర్మించాలని అలాగే,మా మండలం ఉద్యోగాలకు అదర్శ గ్రామశీ మరియు సరస్వతి పుత్రులకు నిలయం కానీ విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలిందని మా మండలానికి ూా స్కూల్ మంజూరు అయ్యేలా మీరు ప్రత్యేక చొరవ చూపాలని కోరడం జరిగింది.విటన్నిటికి కూడా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి తొందరలో వీటన్నిటికీ పరిష్కారం చూపేలా కృషి చేస్తానన్నారు.

## ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులను హరించే కుట్ర జరుగుతోంది: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

సి కె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు జులై 15 2026: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల హక్కులను హరించే కుట్ర జరుగుతోందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆరోపించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో జనాభా లెక్కలు, 18 సంవత్సరాలు నిండిన అర్హుల ఆధారంగా ఓటరు నమోదు ప్రక్రియ జరిగేదని, ప్రస్తుతం ఎస్ఐఆర్ పేరుతో కొత్త విధానాన్ని అమలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఓటు నమోదు పూర్తయ్యే వరకు నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో పాటు ప్రజాస్వామ్య హక్కు కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి గ్రామాల వారీగా విస్తృతంగా సహకరిస్తున్నారని తెలిపారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు, ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి అర్హ




ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీఓ, అంగన్‌వాడీ సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత -సమైక్యతకు యువత అంకితం కావాలి .



**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను**

గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు దేశ సమైక్యతకు సమగ్రతకు యువత అంకితం కావాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన విద్యార్థి వ్యతిరేక విదానాల పై పోరాటాలకు యువత సన్నద్ధం కావాలని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను యువత ను కోరారు. ఈ రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో యువ నాయకులు పంగ సైదులు,మెండే లింగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఏఐవైఎఫ్ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ పార్టీ తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీని ఇచ్చి,కేంద్ర లో అధికారం లోకి వచ్చిన తాము ఇచ్చిన హామీలను అటకెక్కించాయని, ఉన్న ఉద్యోగాలకి కూడా ఎసరు పెట్టి నేటి యువతను రోడ్డున పడేస్తున్నాయని, దీంతో నిరుద్యోగ సమస్య మరింత పెరిగి యువత రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి వచ్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తాము అధికారంలోకి వస్తేనిరుద్యోగ భృతి ఇస్తామని హామీని ఇచ్చి రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తాను ఇచ్చిన ఎన్నికల హామీని తుంగలో తొక్కి, అమలు చేయకుండా నేటికీ యువతను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తూనే ఉన్నదని ఆయన అన్నారు.ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, నేటి యువతకు ఈ ప్రభుత్వాలపై ఉద్యమాలు చేయడానికి ప్రశ్నించడానికి అవకాశం కలిగిందని, అట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ హక్కుల కోసం పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యువతి, యువకులపై ఉన్నదని, ముఖ్యంగా యువత పర్యావరణ పరిరక్షణపై గ్రామీణక్రీడలపై మొగ్గు చూపాలని ఆయన అన్నారు.

అనంతరం మహాసభలో ఏవైఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ మహాసభ లో ఏఐవైఎఫ్ నాయకులు, ఈద ప్రసాద్,షేక్ ఖాసీం సాబ్,ఈద వీరబాబు, ఈద మధు, చింతకాయల కొండలు , ఆకుల శ్రీను, యోగి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కృషి చేసిన వారికి సమూచిత స్థానం కల్పించిన బిజెపి పార్టీ.






సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 15. భారతీయ జనతా పార్టీ నూతనంగా నియమించిన జిల్లా కార్యవర్గంలో వలిగొండ మండలానికి చెందిన మైసొల్ల రామనర్స్ కి, కనతాల రత్నమాల అశోక్ రెడ్డి ను జిల్లా కార్యవర్గ సభ్యులుగా జిల్లా అధ్యక్షుడు శ్రీ ఉట్కూర్ అశోక్ గౌడ్ గారు నియమించడం జరిగింది. మండలానికి జిల్లా కార్యవర్గ సభ్యులుగా వీరిని నియమించినందుకు మండల శాఖ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ గారు పత్రిక ప్రకటన విడుదల చేశారు..

# రాయపర్తి వైన్స్‌లపై ఆరోపణలు



- **ఎక్సైజ్ శాఖ తీరుపై ప్రశ్నలు**
- **సెటిల్‌మెంట్ చేసుకోండి' అంటూ సీఐ వ్యాఖ్యానించారనే ఆరోపణలు**
- **తనిఖీలు చేయాల్సిన అధికారులు వైన్స్ యజమానులకు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు**
- **వరుస కథనాలు వెలువడుతున్నా స్పందించని ఎక్సైజ్ శాఖపై అనుమానాలు**

పాలకుర్తి/రాయపర్తి(సి కే న్యూస్) ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ : రాయపర్తి మండలంలోని పలు వైన్స్ షాపుల నిర్వహణ తీరుపై గత కొంతకాలంగా వరుసగా ఆరోపణలు, కథనాలు వెలువడుతున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తనిఖీలు నిర్వహించి నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు కొందరు వైన్స్ యజమానులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా ఎక్సైజ్ సీఐ స్థాయిలోనే “సెటిల్‌మెంట్ చేసుకోండి” అనే వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై నిజానిజాలు ఏవైనా కావొచ్చు గానీ, ఇటువంటి ఆరోపణలు వెలుగులోకి రావడం ఎక్సైజ్ శాఖ పనితీరుపై సందేహాలకు తావిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాయపర్తి మండలంలోనీ కొన్ని వైన్స్ దుకాణాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. నిర్ణీత సమయాలకు మించి విక్రయాలు, అధిక ధరలకు మద్యం అమ్మకాలు, అనుమతులు లేని కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కఠిన తనిఖీలు జరగడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల పలు పత్రికల ద్వారా ఈ అంశాలపై వరుస కథనాలు వెలువడినా, సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించకపోవడం పై పలు అనుమానాలకు దారితీస్తోంది. సాధారణంగా చిన్న ఫిర్యాదు వచ్చినా కూడా తనిఖీలు చేపట్టే ఎక్సైజ్ శాఖ, ఇంతటి ఆరోపణలు వస్తున్నప్పటికీ ఎందుకు మౌనం పాటిస్తోందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది వైన్స్ యజమానులతో అధికారులు కుమ్మక్కై అక్రమాలకు అండగా నిలుస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడటంతో పాటు, నిబంధనలు పాటించే వ్యాపారులు కూడా నష్టపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ చేపట్టి, ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారికంగా స్పష్టత ఇవ్వాలని వారు అభిప్రాయపడుతున్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలంటూ చలో హైదరాబాద్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : రాష్ట్రంలోని నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ సచివాలయం (సెక్రటేరియట్) ఎదుట నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ధర్నా కార్యక్రమానికి చింతకాని మండలం నుంచి నిరుద్యోగులు, సీపీఎం నాయకులు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కోదుమూరు, పొద్దుటూరు, పాతర్లపాడు గ్రామాల నిరుద్యోగ సంఘాల నాయకులు, సీపీఎం మండల బాధ్యులు దేశబోయిన ఉపేందర్, కోదుమూరు గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలువురు నిరుద్యోగ యువత చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ఆందోళనకు చింతకాని మండలం నుంచి పెద్ద సంఖ్యలో యువత తరలివెళ్లారు.

## కొత్తూరు మున్సిపాలిటీ 1వ వార్డులో ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం,



- **ఈఎఫ్ ఫారాలు నింపి బీఎల్‌వోకు అందజేయాలని,**
- **గ్రామస్థులకు బీఎల్ఏ మహేష్ గౌడ్ పిలుపు,**

షాద్ నగర్ నియోజకవర్గ సీకే న్యూస్ ప్రతినిధి, 15: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా బీఎల్ఏ పీర్లగూడెం మహేష్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు వెంటనే ఈఎఫ్ ఫారాలు నింపి సంబంధిత బీఎల్‌వో కు అందజేయాలని కోరారు

ఈ బూతులో మొత్తం 1,000 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 643 మంది ఓటర్ల వెరిఫికేషన్ పూర్తయిందని ఇంకా 355 మంది వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉందని తెలిపారు అలాగే మరణించిన ఇద్దరు ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడినట్లు వెల్లడించారు

మిగిలిన అర్హులైన ఓటర్లు ఆలస్యం చేయకుండా ఫారాలు నింపి సమర్పించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు రాజు,బండారి లక్ష్మీనారాయణ,చిటికల నారాయణ, చిటికల నర్సింహ,బండారి శ్రీనుతో పాటు వార్డు గ్రామస్థులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే చట్టరీత్యా నేరం.

అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్సై.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్థానిక వలిగొండ మండలం ఎస్సై యుగేందర్ మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ మీడియాతో మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ వెహికల్స్ నడిపేవారు పాటించాలని బండి నడిపేటప్పుడు హెల్మెట్ లైసెన్సు బండి ఆర్ సి తప్పనిసరిగా పాటించాలని ప్రయాణంలో తగు జాగ్రత్తలు పాటించాలని హెల్మెట్ ఉంటేనే బండిని బయటికి తీయాలని అది వారు ఖచ్చితంగా పాటిస్తే అనేక ప్రమాదాలు నివారించే మార్గం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రజాపాలన లో భాగంగా ఈరోజు అవగాహన సదస్సు ప్రజలకు అర్థమయ్యే రీతిలో మీడియా ద్వారా చెప్పడం జరిగింది.

## సింగిల్ విండో చైర్మన్ గా గరిసె రవి ఎన్నిక.

ఎమ్మెల్యే సౌజన్యంతో.




**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సింగిల్ విండో చైర్మన్ గా మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిసే రవి ఎన్నికైనారు.

బోనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో ఆయన ఈ పదవికి ఎంపికయ్యారు. గరిసె రవి సింగల్ అండ్ చైర్మన్ పదవికి ఎన్నిక కావడం పట్ల వలిగొండ మండల పరిధిలోని పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు.

పార్టీ కోసం సుదీర్ఘకాలంగా శ్రమిస్తున్న సీనియర్ నాయకుడికి తగిన గుర్తింపు దక్కిందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ గరిసె రవి ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఎన్నిక కు సహకరించిన మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు..

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటానని మీడియా ద్వారా చైర్మన్ మాట్లాడినారు..

## మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో కల్తీ పాల తయారీ జరుగుతోందనే అనుమానంతో బుధవారం స్థానిక పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు.



**సి కె న్యూస్ కొల్చారం నర్సాపూర్ :** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో కల్తీ పాల తయారీ జరుగుతోందనే అనుమానంతో బుధవారం స్థానిక పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. స్థానికుల సమాచారం మేరకు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ పాల వ్యాపారి వద్ద ఉదయం 6.30 గంటలకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం ఫుడ్ సేఫ్టీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పాల నమూనాలను సేకరించారు. తనిఖీల్లో పాల పౌడర్, పాలలో కలిపే అనుమానాస్పద లిక్విడ్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. కల్తీ జరిగిందనే అనుమానంతో పాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. రెండు లీటర్ల పాలతో పాటు అనుమానాస్పద రసాయన ద్రవం, మిల్క్ మీటర్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు."

## తెలంగాణ ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ ఐడి కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన ఐడి కార్డులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా డ్రైవర్స్ కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "షాద్‌నగర్ అభివృద్ధే నా ధ్యేయం..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం"
- 12వ వార్డు కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ ఆధ్వర్యంలో..
- రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**షాద్నగర్ నియోజకవర్గ సీ కే న్యూస్ ప్రతినిధి జులై 15 :**షాద్‌నగర్: పట్టణంలోని ప్రతి వార్డులో మెరుగైన మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధి సాధించడమే తన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ 12వ వార్డులో రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫరూక్‌నగర్ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే షాద్‌నగర్ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేసి ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కౌన్సిలర్ కళ్యాణ్‌కార్ దిలీప్ కుమార్, రిజ్వానా బేగం, ముబారక్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, నవీన్, గంగామోని సత్తయ్య, రవితేజ, సీతారాం, ప్రదీప్ ముదిరాజ్, బీఎల్‌ఓలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి కంచం ద్రౌపతి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పశువుల షెడ్లు నిర్మించుకోవడం జరిగింది.

ఇట్టి లబ్ధిదారులు 1. పాశం రజిని, 2. గోపిదేసి సావిత్రమ్మ, 3. గోపిదేశి వీరబాయమ్మ, 4. రాజం వెంకమ్మ, 5. ఎరుకల నాగమ్మ, 6. కొమ్ము వీరమ్మ లకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ ద్రౌపతి గారు మాట్లాడుతూ.... ఈ పథకంలో ఆసక్తి కలిగి అర్హులైన వారు పశువుల షెడ్డు నిర్మించుకోవాలని, ఇంకుడు గుంతలు లేనివారు నిర్మించుకోవాలని తెలిపారు.

వన మహోత్సవంలో భాగంగా ఐదు ఎకరాల లోపు రైతులు మామిడి, జామ, నిమ్మ, జామాయిల్, ములగ, పామ్ ఆయిల్ వంటి తోటలు వేసుకోవాలని వీటికి 100% సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు, వార్డు సభ్యులు వలమల వెంకటరామయ్య, నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, పంచాయతీ కార్యదర్శి నా=ఖ రెడ్డి గారు, ఫీల్డ్ అసిస్టెంట్ బండి అప్పారావు, జిల్లపల్లి చిన్న పుల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## "ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి..

సర్ ప్రక్రియను విజయవంతం చేయాలి"

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి జులై 15 :**ఫరూక్‌నగర్‌లోని పలు వార్డుల్లో సర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే

షాద్‌నగర్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14 వార్డులతో పాటు బూత్ నెంబర్లు 227, 228, 231, 234లలో జరుగుతున్న సర్ ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌ల వద్ద ఓటర్లతో మాట్లాడి, ఎన్యూమరేషన్ ఫారాల నమోదు, వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల సంఘం సూచించిన విధంగా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, బీఎల్‌ఓలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ప్రజలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, కౌన్సిలర్లు దిలీప్, రిజ్వానా బేగం, ముబారక్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, నవీన్, గంగామోని సత్తయ్య, రవితేజ, సీతారాం, ప్రదీప్ ముదిరాజ్, బీఎల్‌ఓలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోకో పోటీల్లో పంజాబ్ లో మెరిసిన పేదింటి కుసుమ

గిరిజన బిడ్డ గుగులోతు శైలజ



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** కోకో పోటీల్లో ఎంపికైన గిరిజన బిడ్డ గుగులోతు శైలజ మండల పరిధిలోని గార కుంట తండాకు చెందిన గుగులోతు జలంధర్ నాయక్ పద్మ ల ఏకైక కుమార్తె శైలజ గిరిజన పేద కుటుంబంలో పుట్టి ఉన్నంత విద్య కోసం నలగొండ కేంద్రీయ విద్యాలయంలో చదువుతూ కోకో పోటీల్లో తనదైన శైలిలో ఆ జట్టుకు యువ కర్తగా వ్యవహరించి జట్టుకు ఎంపికయ్యారు. లవ్లీ పబ్లిక్ యూనివర్సిటీ పంజాబ్ లో బీద కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డ ఈ అవకాశం దకడంపై హర్షం వ్యక్తం చేసిన వారిలో హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ ప్రత్యేకంగాఅభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగుగులోతు సందీప్ నాయక్ కంటెస్టెడ్ సర్పంచ్ గుగులోతు సత్యవతి బాలు నాయక్ సామాజికవేత్త గుగులోతు నరేందర్ నాయక్ సింగర్ నరసింహ నాయక్ విద్యా కమిటీ చైర్మన్ మాజీ బచ్చలకూరి కోటయ్య మాజీ వార్డ్ నెంబర్ శ్రీనివాస్ నాయక్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్ యువ నాయకులు నాగు నాయక్ పాల డైరీ రవీందర్ నాయక్ గ్రామ పెద్దలు పులియ నాయక్ నెహ్రూ నాయక్ రతిరాం నాయక్ హర్షం వ్యక్తం చేసి ప్రత్యేకంగా అభినందించారు

# కొత్తూరులో అగ్నిప్రమాదం: రూ. 5 లక్షల నష్టం

**గడ్డివాము నుంచి వ్యాపించిన మంటలు కొత్తూరు ప్లంబర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం**





**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి జూలై 15 :**కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తు చెలరేగిన ఈ మంటల్లో ఒక ప్లంబింగ్ గోదాం పూర్తిగా కాలిబూడిదైంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని బాబూలాల్ గోదాం వద్ద ఉన్న గడ్డివాముకు ఒక్కసారిగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. గడ్డి ఎండిపోయి ఉండటంతో నిమిషాల వ్యవధిలోనే మంటలు తీవ్రరూపం దాల్చాయి. ఆ గడ్డివాము పక్కనే ఉన్న ఓం ప్రకాష్ అనే వ్యక్తికి చెందిన ప్లంబర్ గోదాంకు ఈ మంటలు వేగంగా వ్యాపించాయి. గోదాంలో ప్లాస్టిక్ పైపులు, ఇతర సామాగ్రి భారీగా ఉండటంతో మంటలు ఆకాశాన్నంటాయి. చుట్టుపక్కల దట్టమైన నల్లటి పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సకాలంలో ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది, స్థానికులతో కలిసి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. వెంటనే స్పందించడంతో చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా పెద్ద ప్రమాదం తప్పింది.

ఈ ప్రమాదంలో ప్లంబర్ గోదాంలో ఉన్న విలువైన సామాగ్రి అంతా కాలి బూడిదైందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు ఐదు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పేదప్రజల సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం...

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

ఈరోజు గద్వాల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్, ధరూర్, గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

ఈ. సతీష్ o/శీ ఈ. ఉరుకుందు కు (చికిత్స) నిమిత్తం 53,000 రూపాయల చెక్కును.
మన్యం o/శీ తిరుగుతుంది కదా తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 36,000 రూపాయల చెక్కును.
దేవరాజు o/శీ చిన్న మీనాలన్న కు (చికిత్స) నిమిత్తం 28,000 రూపాయల చెక్కును.
లేట్ కావలి నరసింహులు o/శీ కావలి హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.
కావలి పల్లవి ఘ/శీ కావలి హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.
ఎండీ. మహమ్మద్ ఘ/శీ జహంగీర్ కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.
మాస్టర్ అరుణ్ o/శీ జయరాముడు తెలుగు కు (చికిత్స) నిమిత్తం 13000 రూపాయల చెక్కును.
సుజాత ఘ/శీ దుబ్బన్న కు (చికిత్స) నిమిత్తం 11000 రూపాయల చెక్కును.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం గ్రామదేవతలకు మహిళల మొక్కులు... బిందెలతో అభిషేకాలు

పెద్దఎల్లాపురం: సి కే న్యూస్

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పెద్ద ఎల్లాపురం గ్రామంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. విత్తిన విత్తనాలు మొలకెత్తక, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.
వర్షం కురిపించాలని వేడుకుంటూ పెద్దఎల్లాపురం గ్రామ మహిళలు ఈరోజు గ్రామంలోని ప్రధాన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
గ్రామ బొడ్రాయి, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ హనుమాన్ స్వామి, శ్రీ పెద్దమ్మ తల్లి దేవతల వద్దకు బిందెలు, కలశాలతో నీళ్లు తీసుకెళ్లి అభిషేకాలు చేశారు. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.
"అమ్మా తల్లి... మా కడుపు నింపే రైతన్నను ఆదుకో... మా ఊరిపై వర్షం కురిపించు... పంటలు పచ్చగా ఉండేలా చూడు" అంటూ మహిళలు కన్నీటితో ప్రార్థనలు చేశారు.
గ్రామ పెద్దలు, యువకులు కూడా ఈ పూజల్లో పాల్గొన్నారు. గ్రామ సాంప్రదాయం ప్రకారం ఇలా గ్రామదేవతలకు మొక్కులు చెల్లిస్తే తప్పకుండా వర్షాలు కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని గ్రామస్తులు నమ్మకం వ్యక్తం చేశారు.



వర్షం పడకపోతే ఈ సంవత్సరం పంట నష్టపోతామని, ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు.

చవర్షంకోసంబిప్రార్థన చగ్రామదేవతలు చరైతుబతకాలి చపెద్దఎల్లాపురం

# ఫారెస్ట్ అధికారులకు చేతనైతే షెడ్యూల్ ఏరియాలో అక్రమంగా సాగుచేస్తున్న గిరిజనేతరుల అదీనం లో అటవీ భూములను లాక్కోండి. తుడుందెబ్బ.

**ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ )**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి,డిమాండ్.**

సి కే న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ పనుల ను నిలిపివేసి,అటవీ హక్కుల చట్టం 2006 కు ముందు నుండి ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేస్తున్న, అందులో కొన్ని భూములకు పట్టాలు ఇచ్చి మిగిలిన భూములకు హక్కు పట్టాలు రాలేదని, అలాంటి భూములను నేడు హక్కు పట్టాలు లేవు అనే సాకుతో సాగులో ఉన్న పోడు భూముల ను లాక్కోవటం ఫారెస్ట్ అధికారులకు తగదని .అటవీ శాఖ అధికారులారా మీకు చేతనైతే షెడ్యూల్ ఏరియాలోకి అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతరులు అక్రమంగా ఈ ప్రాంతంలో ఎటు వంటి హక్కులు లేకున్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాల కు విరుధంగా వేలాది ఎకరాల అటవీ పోడు భూములను సాగుచేస్తున్నారని వారి భూముల్లో ట్రెంచ్ పనులు చేపట్ట చేతగాని అటవీ శాఖా అధికారులు అటవీ ఎ జమానలైన ఆదివాసులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తూ పోలీస్ అధికార యాత్రంగం ను అడ్డుపెట్టుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ దోపిడీ వలసవాదులకు కొమ్ము కాస్తున్నారని, చేపట్టాలని, మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా,ఎన్ని వేల ఎకరాలు గిరిజనేతరుల చేతిలో ఉన్నవి అనేది లెక్క తేల్చాలని అలాంటి గిరిజనేతరుల భూములు లాక్కుని భూమి లేని నిరుపేద ఆదివాసీలకు పంపిణీ చేయాలని అటవీ శాఖ అధికారుల ను, రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు



# బర్తడే వేడుకల్లో పాల్గొన్న పలువురు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల చిన్న మండవ గ్రామం వాస్తవ్యులు కందిమల్ల బసవయ్య ఒ రమాదేవి ఆర్.ఎం.పి అల్లుడు డాక్టర్ రవిచంద్ర ఒ డాక్టర్ మమత ఏకైక పుత్రుడు చి .. ధన్విక్ ఫస్ట్ బర్తడే సెలబ్రేషన్ ఖమ్మం పట్టణంలో సీఎంఆర్ ఫంక్షన్ హాల్ జరిగింది ఈ కార్యక్రమం లోపాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరిదు రామకృష్ణ మోచర్ల చంద్రశేఖర్ పర్సగాని తిరుపతిరావు డీలర్ కందిమల్ల బసవయ్య గుడిది పిచ్చయ్య ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి లక్ష్మణ్‌కు అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్ అత్యుత్తమ వైద్య సేవలకు తక్షణ చర్యలు

**చిన్నారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ.. రాయుడు ఈఎన్‌టీ వైద్యులతో స్వయంగా మాట్లాడిన మంత్రి**

ధర్మవరం, సి కే న్యూస్: :ధర్మవరం పట్టణంలోని పీఆర్టీ స్ట్రీట్‌కు చెందిన గుడిపాటి శ్రీరామ్ గారి ఐదున్నరేళ్ల కుమారుడు లక్ష్మణ్ వినికిడి సమస్యతో బాధపడుతున్న విషయం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకురాగా మంత్రి అత్యంత మానవీయ దృక్పథంతో వెంటనే స్పందించి చిన్నారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా అవసరమైన వైద్య సహాయం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్, తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బుధవారం సాయంత్రం బాధిత కుటుంబాన్ని స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం చిన్నారి లక్ష్మణ్‌ను మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడకు తరలించే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. రైలు ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లతో పాటు వైద్య చికిత్సకు సంబంధించిన అన్ని సమన్వయ చర్యలను పూర్తి చేసి, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసి విజయవాడకు పంపించారు. ఇదే సమయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ విజయవాడలోని ప్రముఖ రాయుడు ఈఎన్‌టీ ఆసుపత్రి వైద్యులు డా. రాయుడుతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి,



చిన్నారి లక్ష్మణ్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. చిన్నారికి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించి, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. చికిత్స ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేదా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య బృందానికి సూచించారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అనే సంకల్పంతో ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తూ, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవలను బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా అభినందించారు. తమ బిడ్డకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు వెంటనే స్పందించి అన్ని ఏర్పాట్లు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ , అలాగే ప్రతి దశలో అండగా నిలిచి విజయవాడకు పంపించే వరకు అన్ని ఏర్పాట్లు చేసిన హరీష్ బాబు కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓం. నమః శివాయ



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం గుడి పునర్నిర్మాణం రాతికటకంతో పూర్తి కావచ్చినది ఇట్టి నిర్మాణం కొరకు ఈరోజు విరాళం రాసిన దాత. శివ నారాయణ శెట్టి. సీనియర్ అడ్డుకేట్ 2.51.116. రెండు లక్షల 51 యొక్క వెయ్యి 116 రూపాయలు చందా రాసి నగదు. లక్ష రూపాయలు నగదు ఇచ్చినారు. చందా రాసిన పత్తి శివ నారాయణ అడ్వకేట్ మరియు వారి కుటుంబ సభ్యులకు .ఆ శివుని కృప ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుచు శివ నారాయణ వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ.
ఈరోజు విరాళ సేకరణలో. శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్ కౌన్సిలర్ ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్. కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి ఈరోజు విరాల సేకరణలో పాల్గొనడం జరిగినది.
గమనిక. ఆగస్టు నెలలో నల్లకుంట శివాలయం గుడి ప్రారంభోత్సవం ఉంటుంది.
ఎవరైనా భక్తులు చందా రాయని వారు ఉంటే .ఈ యొక్క నిర్మాణంలో ప్రారంభోత్సవం కార్యక్రమం కి కావలసిన డబ్బులు ఎవరైనా భక్తులు ఉంటే.నగదు రూపకంగా ఇవ్వదలచిన వారు ఈ నిర్మాణంలో మీరు కూడా భాగస్తులై ఆ శివుని కృప మీకు మీ కుటుంబ సభ్యులకుఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని.కోరుచున్నాము.

# ,తక్షణమే స్పందించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, శ్రీజ మేడంలకు ప్రజల ప్రశంసలు,

సి కే న్యూస్ ఖమ్మం.

ఖమ్మం, జూలై 15: ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఓ అత్యవసర పరిస్థితిలో అధికారులు మానవత్వంతో స్పందించి ఒక అధికారికి సకాలంలో వైద్య సహాయం అందించారు.
విషయంలోకి వెళితే, ముదిగొండ మండలానికి చెందిన వ్యవసాయ శాఖ అసిస్టెంట్ (ఏఈ)కు కలెక్టరేట్‌లో ఉన్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు లక్షణాలు కనిపించాయి. ఈ విషయాన్ని గమనించిన లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శ్రీజ మేడం వెంటనే స్పందించి, అక్కడే విధుల్లో ఉన్న సీహెచ్‌వో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తో కలిసి అత్యవసర వైద్య సహాయం అందేలా చొరవ తీసుకున్నారు.



డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తక్షణ చికిత్స అందించడంతో బాధిత అధికారికి ప్రాథమిక వైద్య సహాయం సకాలంలో లభించింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.
ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మరియు అదనపు కలెక్టర్ శ్రీజ మేడం చూపిన అప్రమత్తత, మానవత్వాన్ని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమయానికి స్పందించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం కలిగిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు మంజూరు కావడం జరిగింది ఈ చెక్కులను నాగిలిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జమ్ముల.కృష్ణారెడ్డి
మరియు ఉపాధ్యక్షుడు చాట్ల.రాజశేఖర్
మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతుల మీదుగా చాట్ల శ్రీనివాసరావు కి 29,000 రూపాయలు , అరికోట్ల ప్రవీణ్ 20,000 రూపాయలు, కొంగర రవి 44,500 రూపాయలు, అరికోట్ల రత్నకుమారి 37,000 రూపాయలు, బొజ్జగాని సుహాసిని 25,000 రూపాయలు, పదిమళ. కిషోర్ కి 13,000 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది..
ఈ యొక్క కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి పంది మురళి, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని .లక్ష్మయ్య , 1వ వార్డు మెంబర్ పామర్తి రామకృష్ణ, 2వవార్డ్ మెంబర్ చాట్ల నాగరాజు, మరియు సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, వీరభద్రం, బాలశౌరి, ఎస్కే భాష, మార్కపుడి అశోక్, హరికృష్ణ, కొనకంచి నరసింహారావు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినారు...

# సీఎం 'సినిమా' సర్‌ప్రైజ్



కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుత తమిళనాడు సీఎం విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' విడుదల జూలై 24 అని ప్రచారం జరిగినా.. ఇప్పుడు నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఇండియాలో ఒకరోజు ముందే అంటే జూలై 23నే రిలీజ్ అని కన్ఫర్మ్ చేశాయి. ఓవర్సీస్‌లో జూలై 24న విడుదల ఖరారు కాగా, యూకేలో అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలైపోయాయి. దీంతో ఇండియాలో ఏకంగా నాలుగు రోజుల ఎక్స్‌టెండెడ్ ఓపెనింగ్ వీకెండ్ దక్కనుంది. మరో విశేషమేమంటే.. టికెట్ ధరల విషయంలో అనవసర పెంపు ఉండకూడదని స్వయంగా సీఎం విజయే పర్యవేక్షిస్తున్నారట!ఇక ఈ చిత్రం అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి'కి పాక్షిక రీమేక్ కావడం విశేషం. అందులోని చైల్డ్ ఎబ్యూజ్ నేపథ్య సన్నివేశం విజయ్‌ను తీవ్రంగా కదిలించడంతో ఆ హక్కులను కేవీఎన్ ప్రొడక్షన్స్ ప్రత్యేకంగా కొనుగోలు చేసిందట. హెచ్ వినోద్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌లో పూజా హెగ్డే హీరోయిన్. బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాశ్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మేనన్, ప్రియమణి కీలక పాత్రలు పోషించారు. అనిరుథ్ సంగీతం సమకూర్చారు. నటుడిగా విజయ్ ఆఖరి సినిమా.. సీఎం అయ్యాక వస్తున్న తొలి సినిమా కావడంతో 'జన నాయగన్'పై ఫ్యాన్స్‌లో మామూలు క్రేజ్ లేదు. మొత్తానికి దళపతి తన అభిమానులకు ఒకరోజు ముందే పండుగ తెస్తున్నారన్నమాట!



# ఇంకా ఏడిపించకండి.. ప్లీజ్!

లెజెండరీ సింగర్ జానకి జూలై 11న మైసూర్‌లో కన్ను మూయడంతో.. అంత్యక్రియలు మరుసటి రోజు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. కుటుంబ సభ్యులతోపాటు ఎంతో మంది సినీ ప్రముఖులు కడసారి వీడ్కోలు పలికారు. అయితే జానకమ్మకు అత్యంత ఆప్తురాలు, టాలెంటెడ్ గాయని శ్వేతామోహన్ హాజరుకాకపోవడాన్ని పట్టుకుని కొందరు సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. ఈ నెగిటివ్ కామెంట్లతో మనోవేదనకు గురైన శ్వేత..తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ట్రోలర్స్‌కు ఆన్సర్ ఇచ్చారు.అంత్యక్రియలు జరుగుతున్నసమయంలో లండన్‌లో మ్యూజిక్ మేస్ట్రో ఇళయరాజా లైవ్ కన్సర్ట్‌లో ఉన్నట్లు వెల్లడించారు.జానకమ్మ మరణవార్త తెలిసిన కొద్ది గంటలకే వేదికెక్కి.. ఆమె పాడిన క్లాసిక్ సాంగ్స్‌ను ఆలపించడం కత్తిమీద సాములా అనిపించిందన్నారు. ఆ బాధను తట్టుకోలేక స్టేజ్ మీదే కన్నీళ్లు పెట్టుకున్న శ్వేతను.. ఇళయరాజా అర్థం చేసుకుని సపోర్ట్ చేస్తూ కన్సర్ట్‌ను కొనసాగించారట.జానకమ్మను ఆఖరిసారిగా చూసుకుని ఆశీర్వాదం తీసుకోలేకపోవడం జీవితకాలం తీరని లోటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంబులెన్స్‌లో ఉన్నప్పుడే తాను ఫోన్‌లో ఆఖరిసారిగా మాట్లాడానని గుర్తుచేసుకున్నారు. గుండె పగిలే బాధ ఉన్నా.. వృత్తి ధర్మంలో భాగంగా ముందుగా ఇచ్చిన కమిట్‌మెంట్ కోసమే ఆ ఎమోషనల్ బ్లాక్‌లోనూ పాటలు పాడానని వివరించారు. "దయచేసి ఈ కష్ట సమయంలో నన్ను వెక్కిరిస్తూ కామెంట్లు చేయకండి. జానకమ్మ లేరనే వార్తను నేను ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాను. మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నాను. నన్ను ఇంకా బాధపెట్టకండి" అని ఆమె చేసిన విజ్ఞప్తి అందరినీ కదిలించింది. ఒక ఆర్టిస్ట్‌గా వృత్తి పట్ల ఆమె చూపిన అంకితభావాన్ని అర్థం చేసుకోకుండా గుడ్డిగా ట్రోల్ చేయడం నిజంగా బాధాకరం. నెటిజన్లు సైతం ఇప్పుడు ఆమె పోస్టుకు పూర్తి మద్దతు తెలుపుతూ.. ధైర్యంగా ఉండాలంటూ కామెంట్లు చేస్తుండటం కాస్త ఊరట.

# సామ్ 'బంగారు' క్షణాలు

మాతృత్వం కోసం ఎంతో ఎదురుచూశానని అగ్ర కథానాయిక సమంత చెప్పుకొచ్చారు. ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న ఆమె.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాతృత్వంపై ఆసక్తికర, హృద్యమైన వ్యాఖ్యలు చేశారు. "చాలా ఉత్సాహంగా ఉంది. నేను ఈ క్షణం కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నాను. 'అమ్మ' అనే పిలుపు కోసం ఎంతో పరితపించాను. అందుకే ఈ ప్రయాణంలో నా సర్వస్వం అందించడానికి సిద్ధంగా ఉన్నాను. జీవితంలో ప్రతి విషయంలోనూ నేను ఆసక్తిగా ఉంటాను. ఈ ప్రయాణంలో కూడా ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నాను. ప్రతిరోజూ కొత్తగా అనిపిస్తోంది. ఇకపై రాబోయే వాటన్నింటినీ స్వీకరించడానికి రెడీగా ఉన్నాను" అని ఆమె భావోద్వేగంగా పంచుకున్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రస్తుతం సినిమాలకు కొంతకాలం విరామం ప్రకటించిన సమంత.. తన కెరీర్ గురించి మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు కూడా ఆలోచింపజేసేలా ఉన్నాయి. "20 ఏళ్ల తర్వాత ఎవరైనా నా సినిమాల్లో ఏదోక దాన్ని చూసి ఆనందంగా ఎంజాయ్ చేస్తే.. అది నాకు గొప్ప అవార్డుతో సమానం. బాక్సాఫీస్ కలెక్షన్లు కూడా ఆ అవార్డు ముందు తక్కువే. రిస్క్ తీసుకునే నటిగా, మంచి కథలను నమ్మిన వ్యక్తిగా ప్రజలు నన్ను గుర్తుంచుకోవాలని ఆశిస్తున్నా. సినిమా రంగంలోకి కొత్తవారు రావడానికి,వారిని ప్రోత్సహించడానికి నేను చిన్నమార్పునైనా చేశానని వాళ్లకి తెలిస్తే చాలు" అని తెలిపారు. నిజానికి మాటల్లోనే కాదు.. చేతల్లోనూ సమంత ఆదిశగా అడుగులు వేస్తున్నారు.తన సొంతబ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'పై కొత్త దర్శకులు, టెక్నీషియన్లకు అవకాశాలిస్తూ సినిమాలు నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. 'శుభం'వంటి ప్రయోగాత్మక చిత్రంతో నిర్మాతగానూ మంచి మార్కులు కొట్టేసిన ఆమె.. ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో అత్యంత మధురమైన అధ్యాయానికి సిద్ధమవుతుండటంతో అభిమానులు శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.



# హాట్ స్టార్!






# తలైవర్ సరసన సాండ్రమ్మ

రజనీకాంత్ ప్రస్తుతం అశ్వత్ మారిముత్తు డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న 'ధర్మాన' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. 'డియర్'వంటి ఫీల్‌గుడ్ హిట్ అందించిన యంగ్ డైరెక్టర్ అశ్వత్.. తలైవర్‌లాంటి లెజెండ్‌ను డైరెక్ట్ చేస్తుండటం అతడి కెరీర్‌కే బిగ్ జంప్. కమల్ హాసన్‌కు చెందిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం మరో హైలైట్. తెరవెనుక కమల్.. తెరపై రజనీ.. ఈ ఇద్దరు దిగ్గజాల కలయికే ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ఆకర్షణ. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక తాజాగా ఈ ప్రాజెక్టులోకి కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో ఆమె అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. 'సప్త సాగరదాచె ఎల్లో'తో నటిగా తనేంటో నిరూపించుకున్న రుక్మిణి.. ప్రస్తుతం సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. ఇప్పటికే ఆమె చేతిలో రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్ చిత్రం సహా పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇప్పుడు రజనీకాంత్ 'ధర్మాన' కూడా లిస్టులో చేరడంతో.. ఏడాది వ్యవధిలోనే సౌత్‌లోని నాలుగు అగ్ర హీరోల సరసన నటించే అరుదైన అవకాశం ఆమెను వరించినట్లయింది. ఇది ఆమె కెరీర్‌కు మేజర్ టర్నింగ్ పాయింట్ కానుందని చెప్పొచ్చు. ఈ చిత్రంలో రజనీకాంత్, రుక్మిణిలతోపాటు సిమ్రాన్, రాశీ ఖన్నా, యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రజనీ సినిమాలకు సెన్సేషనల్ ఆల్బమ్స్ అందించడంలో ట్రాక్ రికార్డ్ ఉన్న అనిరుథ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తుండగా.. 'కేజీఎఫ్' ఫేమ్ అన్బరివ్ ద్వయం యాక్షన్ సీక్వెన్సులు కంపోజ్ చేస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల ప్లాన్‌ను ఈ ఏడాది చివర్లో అధికారికంగా ప్రకటించనున్నారు.

# బన్నీ-బాసిల్.. కాంబో ఫిక్స్?





అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌తో ఫుల్ బిజీ. అట్లీ డైరెక్షన్‌లో విజువల్ వండర్‌గా రూపొందుతున్న 'రాకా' చేస్తున్న బన్నీ.. తర్వాత లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఇక ఈ రెండు ప్రాజెక్టుల అనంతరం మలయాళ దర్శకుడు కమ్ యాక్టర్ బాసిల్ జోసెఫ్‌తో బన్నీ సినిమా చేయబోతున్నాడనే టాక్ కొంతకాలంగా ఇండస్ట్రీ సర్కిల్స్‌లో గట్టిగానే వినిపిస్తోంది. తాజాగా ఈ రూమర్స్‌కు బాసిల్ జోసెఫే దాదాపు అధికారిక ముద్ర వేసేశాడు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'ఐకాన్' అనే పేరు రాసివున్న క్యాప్ ఫోటోను షేర్ చేయడం.. అంతటితో ఆగకుండా బ్యాక్‌గ్రౌండ్‌లో బన్నీ కెరీర్‌లో ఐకానిక్ సాంగ్‌గా నిలిచిన 'ఆర్య-2'లోని 'రింగా రింగా' పాటను యాడ్ చేయడంతో నెట్టింట సందడి మొదలైంది. 'ఐకాన్' అనే పదం అల్లు అర్జున్ ట్యాగ్‌లైన్ కావడం, దానికి తోడు బన్నీ పాటే బ్యాక్‌గ్రౌండ్ కావడంతో.. ఇక ఈ కాంబో ఫిక్స్ అయినట్లేనని ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ స్టోరీ స్క్రీన్‌షాట్లు వైరల్‌గా మారి.. ఊహాగానాలకు రెక్కలొచ్చాయి. సూపర్ హీరో జానర్‌లో మలయాళంలో సంచలనం సృష్టించిన 'మిన్నల్ మురళి' ఫేమ్ బాసిల్ జోసెఫ్.. బన్నీతో ఒక భారీ సోషియో-ఫాంటసీ ఎంటర్‌టైనర్ తెరకెక్కించనున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఫాంటసీ ఎలిమెంట్స్‌ను ఎమోషన్‌తో మిక్స్ చేయడంలో దిట్ట అయిన బాసిల్.. ప్యాన్ ఇండియా స్టార్ బన్నీ కాంబినేషన్ అంటే అంచనాలు ఆకాశాన్ని తాకడం ఖాయం. 'పుష్ప' సిరీస్ తర్వాత బన్నీ ఎంచుకుంటున్న ప్రాజెక్టులన్నీ డిఫరెంట్ జానర్స్ కావడం విశేషం. అట్లీతో సైన్స్ ఫిక్షన్ టచ్, లోకేష్‌తో యాక్షన్ డ్రామా, ఇప్పుడు బాసిల్‌తో సోషియో-ఫాంటసీ.. ఇలా వెరైటీ లైనప్‌తో బన్నీ దూసుకుపోతున్నాడు. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# టైటిల్ ఫైట్.. కోర్టు వెయిట్!

రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు సందీప్ రెడ్డి కాంబో ప్రాజెక్టు 'స్పిరిట్' టైటిల్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. 'స్పిరిట్ ఈజ్ నాట్ వన్' అనే ఇండిపెండెంట్ తెలుగు చిత్ర నిర్మాతలు తమ సినిమా ఇప్పటికే సెన్సార్ పూర్తి చేసుకుందని.. 'స్పిరిట్' టైటిల్ హక్కులు తమవేనని క్లెయిమ్ చేస్తున్నారు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. ప్రభాస్ చిత్ర బృందం 'స్పిరిట్' టైటిల్‌ను ముంబైలో రిజిస్టర్ చేసుకోగా, 'స్పిరిట్ ఈజ్ నాట్ వన్' నిర్మాతలు విజయవాడ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేశారు. ఈ ఓవర్‌ల్యాపే ఇప్పుడు ఇరువర్గాల మధ్య వివాదానికి కారణమైంది. ప్రెస్‌మీట్ పెట్టిన నిర్మాతలు వెంకటేశ్వర్లు, నరసమ్మ.. తమ టైటిల్ మార్చే ప్రసక్తే లేదని, టైటిల్ రిజిస్ట్రేషన్ రికార్డులు, సెన్సార్ సర్టిఫికేషన్ సహా అన్ని చట్టపరమైన పత్రాలు తమవద్ద ఉన్నాయని తేల్చి చెప్పారు. పైగా తమ సినిమా విడుదలను అడ్డుకునేలా ఒత్తిళ్లు వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ వివాదం తేలేవరకు ప్రభాస్ సినిమాకు క్లియరెన్స్ ఇవ్వొద్దని ఫిలిం ఛాంబర్, సెన్సార్ బోర్డులను ఆశ్రయించిన వారు. అవసరమైతే కోర్టులోనే తేల్చుకుంటామని సందీప్ వంగాకు సవాల్ విసిరారు. అప్పటివరకు ప్రమోషన్స్‌లో ఈ టైటిల్ వాడొద్దని డిమాండ్ చేస్తున్నారు. అయితే ట్రేడ్‌వర్గాల మాట వేరేలా ఉంది. దాదాపు రెండేళ్లుగా 'స్పిరిట్' టైటిల్ ప్రభాస్-వంగా సినిమాతోనే ముడిపడి ఉందని, ప్రాజెక్ట్ స్కేల్, పబ్లిక్ రికగ్నిషన్ దృష్ట్యా ప్రభాస్ టీమే బలమైన స్థితిలో ఉందని, సినిమాపై ఎలాంటి ప్రభావం లేకుండానే ఈ వివాదం సద్దుమణుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే గత నవంబర్‌లో షూటింగ్ ప్రారంభించుకున్న 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారిగా కనిపించనుండగా.. తృప్తి డిమ్రీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ఆరోపణలపై 'స్పిరిట్' నిర్మాతలు లేదా టీ-సిరీస్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాకపోవడం గమనార్హం.

